క్లుప్తంగా

రేపు సీఎం రేవంత్ రెడ్డి రాక

భువనగిరిటౌన్ : సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భువనగిరికి రానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరిలో నిర్వహించనున్న ర్యాలీలో పాల్గొని అనంతరం జరిగే కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించనున్నట్లు తెలిపారు.

ముద్దెపాక నరేందర్‌కు డాక్టరేట్



ఆలేరురూరల్ : మండలంలోని సాయిగుడెం గ్రామానికి చెందిన ముద్దెపాక నరేందర్‌కు శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ సీఎచ్ దినేష్ కుమార్ పర్యవేక్షణలో పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ దళిత్ ఉమెన్ ఇన్ పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూట్ స్టడీ ఇన్ నల్గొండ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ లభించింది.

యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఎల్లారెడ్డి



మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన ఎంపల్లఎల్లారెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన మల్లేష్ యాదవ్, వంగపల్లి మహేందర్, అనంతుల నవీన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, చందపల్లి శ్రీనాథ్, బుగ్గ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

తుర్కపల్లి: గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి జింకల శ్యామ్‌సుందర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో ప్రభుత్వ బోర్లు బాగుచేయించి ట్యాంకులకు కనక్షన్లు అందజేయాలన్నారు. నీరు లేని గ్రామాల్లో రైతుల బోర్ల లీజ్‌కు తీసుకుని తాగు నీటి సమస్య తీర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి, కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

బీబీనగర్: మండలంలోని ముగ్దుంపల్లి గ్రామ పరిధిలో గల శ్రీచక్రానందపురంలోని శ్రీశక్తి పీఠం మహా సంస్థాన్‌లో నిర్మించనున్న శ్రీస్వర్ణాకర్షణ భైరవ సహిత మహా లక్ష్మీకుబేర ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశక్తి పీఠ వ్యవస్థాపకులు, జగద్గురు సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, మాతాజీ అద్వైతానంద, పురోహితులు రమేష్‌శర్మ, ఎగ్జిక్యూటీవ్ అధికారి శశిభూషణ్, కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్, శర్మ పాల్గొన్నారు.

చెట్టుకు కారు ఢీకొని హెడ్ కానిస్టేబుల్ మృతి



జ్ఞానేశ్వర్ మృతదేహం

రామగిరి(నల్లగొండ): తాటిచెట్టుకు కారు ఢీకొన్న ఘటనలో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి తిప్పర్తి మండల పరిధిలోని పెద్ద సూరారం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటి జ్ఞానేశ్వర్ (57) రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా ఏపీలోని రాజమండ్రిలో తన బంధువుల అంత్యక్రియల్లో పాల్గొనేందుకు తన కుమారుడు గుంటి శ్రీకాంత్, మిత్రులు తంగరాజు గణేశ్, బొడ్డు జీవన్‌కుమార్‌తో కలిసి ఈ నెల 17వ తేదీన రాత్రి బయలుదేరాడు. 18న అంత్యక్రియల్లో పాల్గొని అదేరోజు రాత్రి తిరిగి నల్లగొండకు కారులో ప్రయాణమయ్యారు. సుమారు రాత్రి 12:30 గంటల సమయంలో పెద్ద సూరారం గ్రామ పరిధిలోని బొల్లెపల్లికి వెళ్లే దారి వద్దకు రాగానే అకస్మాత్తుగా రోడ్డుకు అడ్డంగా అడవి పందులు వచ్చాయి. కారు నడుపుతున్న శ్రీకాంత్ వాటిని తప్పించబోయి కారును పక్కన ఉన్న తాటిచెట్టుకు ఢీకొట్టాడు. దీంతో ముందు సీట్లో కూర్చున్న శ్రీకాంత్ తండ్రి జ్ఞానేశ్వర్‌కు కడుపులో బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. జ్ఞానేశ్వర్ మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా గాయాలపాలైనవారు చికిత్స పొందుతున్నారు. మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.రాజు తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పలువురు నివాళి

రామన్నపేట : రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.జ్ఞానసుందర్ రాజు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నల్లగొండ ఆస్పత్రిలో ఆయన మృతదేహాన్ని సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్యలు సందర్శించి నివాళులర్పించారు.

నిలువ నీడ కరువు

- వంగపల్లి బైపాస్ వద్ద బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు
- చెట్ల నీడన నిరీక్షించాల్సిన దుస్థితి
- మండుటెండలో ప్రయాణికులకు తప్పని అవస్థలు

యాదగిరిగుట్ట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీ బస్సులకు ఆదరణ పెరిగింది. దీంతో పెద్ద ఎత్తున ప్రజలు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. కానీ మారుమూల గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు అవస్థలు పడకుండా ఆర్టీసీ అధికారులు కనీస సదుపాయాలు కల్పించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం వద్ద మోటకొండూర్ మండలానికి వెళ్లే ప్రధాన రహదారిలో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.



వంగపల్లి బైపాస్ వద్ద చెట్ల కింద బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

ప్రస్తుతం ఎండలు ముదరడంతో ఈ బస్ స్టేజీ వద్ద ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి చెట్ల కిందనే వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది.

నిత్యం వందల మంది రాకపోకలు..

వంగపల్లి నుంచి మోటకొండూర్ వెళ్లే మార్గంలో నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లా కేంద్రానికి, ఆలేరు, యాదగిరిగుట్ట ప్రాంతాలకు నిత్యం వెళ్లి వస్తుంటారు. దీంతో వచ్చే, పోయే క్రమంలో ఈ బైపాస్ వద్ద గంటల తరబడి బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. ఎండైనా వానైనా ప్రయాణికులు నిలబడేందుకు ఇక్కడ బస్ షెల్టర్ లేదు. ప్రయాణికులకు నిలువ నీడ లేకపోవడంతో ఎండలోనే నిలబడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. తాగునీరు కూడా లేక మహిళలు, పిల్లలు,వృద్ధులు నిత్యం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో బస్ షెల్టర్ నిర్మించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

చెట్ల కిందనే నిలబడుతున్నాం



వంగపల్లి బైపాస్ నుంచి మెటకొండూర్ మండలానికి వెళ్తున్నాం. ఇక్కడ బస్ షెల్టర్ లేదు. ఎండలో నిలబడి బస్సు కోసం ఎదురు చూస్తున్నాం. బస్సు రావాలంటే కనీసం గంటకు పైగా పడుతుంది. దీంతో చెట్ల కిందనే నిలబడాల్సి వస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడ బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– అంజమ్మ, ప్రయాణికురాలు

బస్‌షెల్టర్ నిర్మించాలి



వంగపల్లి బైపాస్ వద్ద బస్‌షెల్టర్ నిర్మించాలి. మోటకొండూర్‌కు వెళ్లాలంటే ఇక్కడి వచ్చే బస్సులు ఎక్కాలి బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నాం. వేసవి కావడంతో ఎండలకు తట్టుకోలేక చెట్ల కింద నిలబడుతున్నాం. కనీసం తాగడానికి మంచి నీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. అధికారులు స్పందించి బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేసి తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

– శ్యామల, ప్రయాణికురాలు

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం రామన్నపేటలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంకోసం రాజీవ్, ఇందిరా గాంధీలు ప్రాణత్యాగం చేస్తే, సోనియమ్మ పదవీ త్యాగం చేసిందన్నారు. రాహుల్‌గాంధీ చేసిన భారత్‌జోడో యాత్ర, న్యాయ్‌యాత్రలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించడంతోపాటు గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధిపొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ ఇన్‌చార్జ్ డి.వెంకటరమణారెడ్డి, మందడి రవీందర్‌రెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్మోహన్, బత్తుల క్రిష్ణగౌడ్, బాలకిషన్, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, హర్షిని, మడూరి జ్యోతి, పూస బాలనర్సింహ, నల్ల వెంకట్‌రెడ్డి, పిట్ట రాంరెడ్డి, అయ్యాడపు నర్సిరెడ్డి, గంపల రామచంద్రారెడ్డి,రామిని రమేష్, అక్రం, ఎండీ జమీరొద్దిన్, చిల్లర కైలాసం పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై అధికారులు వివరించారు. ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేసే ముందు అధికారుల నుంచి అగ్ని ప్రమాదాలకు సంబంధించిన అనుమతులు ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జ్ జి.వెంకటేశ్వర్లు, అమరేందర్‌రెడ్డి, నగేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం



మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 20న మండల కేంద్రంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ రోడ్‌షోను విజయవంతం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 2లక్షల రుణమాఫీ ఫైలుపై తొలి సంతకం చేస్తానని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి ఇంత వరకు ఒక్క రైతు రుణమాఫీ కూడా చేయలేదన్నారు. ఇప్పుడు ఎంపీ ఎన్నికలు వస్తున్నాయని చెప్పి ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ఉప్పలయ్య యాదవ్, నాయకులు పి. పూర్ణచందర్‌రాజు, గడ్డం దశరథ గౌడ్, అరుణ, పంజాల వెంకటేష్, కోరె వెంకన్న, నాతి రాజు, కోరె బీరప్ప, నర్సింహరెడ్డి, ఎండీ అజిమోద్దీన్, మాద సత్తయ్య, ఎలగందుల విజయ్‌కుమార్, దుర్గం యాదమల్లు, యాస అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషిచేయాలి

రాజాపేట : బీఆర్ఎస్ గెలుపు కోసం కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతారెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, ఎడ్ల బాలలక్ష్మి, మదర్‌డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, వెంకట్‌రాం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, భాస్కర్ గౌడ్, కృష్ణ, ప్రవీణ్, నర్సింహులు, పల్లె ప్రవీణ్ గౌడ్, స్వామి, భిక్షపతి, సిద్ధిరాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'చామల'ను అధిక మెజార్టీతో గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల ఐలయ్య

తుర్కపల్లి: కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కానుగటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబునాయక్, జిల్లా కార్యదర్శి నర్సింహులు, సుంకరి శెట్టయ్య, పలుగుల శ్రీనివాస్, రాజారాంనాయక్, వెంకటేశ్, అసద్‌బేగ్, కిష్టయ్య, రఘు, సురేందర్‌నాయక్, మహేందర్, మల్లేష్, నారాయణరెడ్డి, బాబు, దుర్వాసులు, శ్రీనివాస్, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామ పరిధిలోని పన్నెండు పడగల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాపోలు విశ్వాస్‌రెడ్డి, అధ్యక్షుడిగా పండాల శివకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చెక్కిల శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మాలావత్ రాములు నాయక్, ఎడ్ల స్వాతి, కార్యనిర్వాహక కార్యదర్శులు రాపోలు అమరేందర్‌రెడ్డి, గుంటి అశోక్, సంయుక్త కార్యదర్శులు రాపోలు పుండరీకం రెడ్డి, మేక ఐలయ్య, జన్నపల్లి రవీందర్ రెడ్డి, గుంటి బీరప్ప, కార్యవర్గ సభ్యులుగా భూక్యా శ్రీను నాయక్, జన్నపల్లి బాలరాజ్‌రెడ్డి, రాపోలు వసంత, బాలలక్ష్మి, ఉదయశ్రీ, గొడుగు బాలకృష్ణ, రంగ నరేష్, నీల సాగర్ పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ డివిజన్ సాధన పోరాట సమితి నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆలేరు డివిజన్ గురించి గత పది సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌పై అధికార ప్రకటన చేసి మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, కల్లెపు అడివయ్య, కిమిడి ఉప్పలయ్య, ఎండి సలీం, అశోక్, గంప కృష్ణ, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



మోత్కూరు : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం రాత్రి మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రోడ్డు వెంట కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో రాష్ట్రం మరింత అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘన విజయం అందించాలన్నారు. ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆలేరు, భువనగిరి మీదుగా జనగామ ఎంఎంటీఎస్ లైన్ విస్తరణకు కృషి చేస్తానన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుతో పాటు నేత కార్మికుల ఉత్పత్తులు, ముడి సరుకులపై జీఎస్టీ తొలగింపునకు కృషి చేస్తానన్నారు. స్థానిక యువతకు ఆన్‌లైన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు బాలలక్ష్మి, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు అండెం పద్మ, ముద్దం జయశ్రీ, గుర్రం లక్ష్మినర్సింహ రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.సమీర్, కారుపోతుల వెంకన్న పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుపోలేబోయిన లింగయ్య, వల్లంభట్ల రవీందర్ రావు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న కాప రవికుమార్

మోత్కూరు : బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని తుంగతుర్తి అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు. శుక్రవారం మోత్కూరులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు పూర్తయ్యే లోపు ఓటర్లను మూడు సార్లు కలిసి ప్రతి బూతుకు 350 ఓట్లు తక్కువ కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా సీనియర్ నాయకులు నాగార్జున్‌రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, నియోజకవర్గ కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, మోత్కూరు మండల అధ్యక్షులు ధీటి సందీప్, అడ్డగూడూరు అధ్యక్షులు సైదులు, నాయకులు సజ్జనం మనోహర్, గూదె మధుసూదన్, నర్సింగ్, మహేష్ పాల్గొన్నారు.

పాలడుగులో ప్రచారం..

మండలంలోని పాలడుగు గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్, ఉపాధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, 24వ బూత్ అధ్యక్షులు కందికట్ల అజయ్, ముక్కాముల మత్స్యగిరి, శ్యామల, నరేష్ పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని అర్బన్‌కాలనీలో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

రామన్నపేట : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు శుక్రవార ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరాచారి, కొమ్ము యాదయ్య, భిక్షపతి, లింగయ్య, హరిబాబు, స్వామి, అరవింద్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం బీజేపీలో చేరారు. పార్టీ అసెంబ్లీ కోకన్వీనర్ మడూరి ప్రభాకర్‌రావు, మండలాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి జంగిలి సత్యనారాయణ, అక్కెనపల్లి సైదులు పోచబోయిన మాధవ్ పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో బైరు వెంకన్న, పోశబోయిన వినయ్, సైదులు, మల్లికార్జున్, మేడబోయిన నరేష్, పావిరాల మాధవ్, ఎర్రబోయిన వెంకటేశం పాల్గొన్నారు.

ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బహుజన ప్రజాశక్తి నాయకులు

భూదాన్‌పోచంపల్లి : గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని మృతిచెందిన మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రశాంత్ మృతి పట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్, కుక్క భిక్షపతి, సుక్క బాబు, బాలయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భువనగిరి క్రైం : సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో అస్వస్థతకు గురై మృతి చెందిన విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలని దళిత ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ, యాక్షన్ ఎయిడ్, దళిత ఉమెన్ నెట్‌వర్క్ సంఘాల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, యాక్షన్ ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ శివలింగం, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్పన, ప్రమీల పాల్గొన్నారు.

గుండాల : గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మృతి చెందిన ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సంక్షేమ పాఠశాలలపై దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



వలిగొండ : పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని గొల్లపెల్లికి చెందిన మాజీ సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మదర్ డెయిరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి, పలువురు మాజీ సర్పంచ్‌లు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 21 న కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్,గరిసె రవి,పలుసం సతీష్, దైవాధీనం, రాం బాబు, యాదయ్య, వెంకట్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వనం శ్రీశైలంగౌడ్, బాబుశేఖర్, శంకర్‌గౌడ్, రమేష్ పాండుగౌడ్, వెంకటేష్‌గౌడ్, కాంత్రి, శివాజీ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పింగళ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, శ్రీనివాస్, దశరథ, ఆనంద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీ డీపీఓ సమీర, సూపర్‌వైజర్ శో భ, అంగన్‌వాడీలు సంధ్యారాణి, రూహిన్‌సుల్తానా, కె.అయిలమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1 లో గ్రాడ్యుయేషన్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ శైలజ, సూపర్‌వైజర్ ధనమ్మ, అంగన్‌వాడీ టీచర్ ప్రేమలత, తల్లులు రమ్య, మానస, స్వప్న, అనిత, మమత, కవిత పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం, ఇస్కిళ్ల, జనంపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ హేమలత, బాలమణి ఉపాధ్యా యులు సందీప్, వసంత, వసంత, జ్యోతి, సునీత, నవనీత, జి.లక్ష్మి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని పెద్దతండాలో పీఏసీఓస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి జింకల శ్యాంసుందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి, పంచాయతీ కార్యదర్శి స్వరూప, పీఏసీఎస్ సీసీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు అమ్మనబోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ సురేష్, సంధ్య, బంగారి, అనంతరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం

రాజాపేట : ఉత్తమ డీసీసీబీ చైర్మన్‌గా అవార్డు అందుకున్న గొంగిడి మహేందర్‌రెడ్డిని శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, గొల్లపల్లి రాంరెడ్డి, గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎడ్ల బాలలక్ష్మి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మృతిపై విచారణ జరిపించాలి

భువనగిరి క్రైం: ఇటీవల గురుకుల పాఠశాల హాస్టళ్లలో విద్యార్థుల మృతిపై విచారణ జరిపించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సెక్రటేరియట్‌లో ఎస్సీ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్ల గొర్ల మోదీరాందేవ్, కూరెళ్ళ మహేష్, ప్రభాకర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రెండు తలల గొర్రె పిల్ల జననం

భువనగిరి క్రైం : మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో రెండు తల ల గొర్రె పిల్ల జన్మించింది. వివరాల ప్రకా రం.. గ్రామానికి చెందిన గొ ర్రెల పెంపకందారుడు బాల్ద రాములుకు చెంది న గొర్రె రెండు తలలతో గొర్రె పిల్లకు జన్మనిచ్చింది. కొద్దిసేపటి తర్వాత గొర్రెపిల్ల మృతి చెందింది. జన్యూ లోపంతో రెండు తలల గొర్రె పిల్ల జన్మించి ఉండవచ్చని పశు వైద్యులు తెలిపారు. వింత ఆకారంలో జన్మించిన గొర్రెపిల్లను చూసేందుకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు


బొమ్మలరామారం : మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ మల్లిఖార్జున స్వామి, బీరప్ప విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, రాజేష్ పైలెట్, బాల్‌రాజ్, రంగా రామాగౌడ్, రవీందర్ రెడ్డి, గోపాల్ గౌడ్, ఆనంద్,మహేష్ గౌడ్, గణేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని కొత్త గుండ్లపల్లిలో శ్రీదుర్గాదేవి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

జనగామ రవీందర్‌రెడ్డికి నివాళి

భువనగిరి : పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో శుక్రవారం ఎల్ఐసీ ఆల్ ఇండియా స్థాయి యూనియన్ నాయకుడు జనగామ రవీందర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఏజెంట్లు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లియాపి బ్రాంచ్ అధ్యక్షుడు సుదర్శన్, వీరా రెడ్డి, వెంకన్న, నరసింహ, వెంకట్, మల్లేష్, చంద్రమౌళి, సత్తయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో



రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతులు

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు రైతులు శుక్రవారం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వారం గడుస్తున్నా లారీలు రాకపోవడంతో కాంటాలు వేయక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిచి నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని.. లారీలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వగ్గు శ్రీశైలం, మలగ నాగరాజు, కొమురయ్య, వెంకటేష్, రవి, శ్రీనివాస్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేక కార్యక్రమం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీరాముడి పట్టాభిషేక కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పట్టు వస్త్రాలు ధరింపజేసి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీరాముడి పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కడవేరు వెంకటేశం, భారత వాసుదేవ్, ఉపాధ్యక్షుడు భోగ విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శి సీత కృష్ణ, సహాయకార్యదర్శి ముసునూరి యాదగిరి, కోశాధికారి దోర్నాల కరుణాకర్, ధర్మకర్తలు మిర్యాల వెంకటేశ్, రవ్వ లక్ష్మణ్, సకినాల జయమ్మ, వలందాస్ శోభ తదితరులు పాల్గొన్నారు.